RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం । 30 । ఏప్రిల్ । 2026

# కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీక మేడే

**సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీకగా నిలిచే మేడే వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మేడే పండుగను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతి బస్తీలో, ప్రతి కూడలిలో ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యతను చాటాలని కోరారు. కార్మికుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శ్రామిక శక్తి విజయకేతనం ఎగురవేసే విధంగా మేడే ప్రదర్శనలు నిర్వహించాలని, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చికాగో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ కార్మిక లోకం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నాయకులు గెడ్డాడు నగేష్, నేరెళ్ల రమేష్, ఎండి యూసుఫ్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో అన్నారుగూడెం విద్యార్థినికి తల్లాడ మండల ద్వితీయ స్థానం

**- 565 మార్కులతో సత్తా చాటిన బెజవాడ లిఖిత**

**- అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత**

**తల్లాడ (తెలంగాణ వాణి):**

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బెజవాడ లిఖిత సత్తా చాటారు. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో 565 మార్కులతో తల్లాడ మండలంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్న బెజవాడ కొరివీర యాదవ్ కుమార్తె లిఖిత చిన్ననాటి నుండి చదువులో మంచిగా రాణించేది. ఈ సందర్భంగా ఈరోజు పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కనబరిచి తల్లాడ మండలంలోని ద్వితీయ స్థానాన్ని సాధించి అన్నారుగూడెం గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ తదితరులు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మంచిగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల:ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి)**

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించేం దుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు.కోరుట్ల నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సుడి గాలి పర్యటన చేశారు.కోరుట్ల నియోజకవర్గంలోని మోహన్ రావుపేట,రేగుంట,మల్లాపూ ర్,పాత దామరాజుపల్లి, రాఘవపేట,బండలింగాపూర్ గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హు లైన కడు నిరుపేదలకు మంజూరు చేసి నూతనంగా నిర్మించుకున్న పలు ఇందిర మ్మ ఇండ్లను ఆయన ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంజిరెడ్డి,రాజు, పుష్పలత,నరసయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్య క్షులు ఎల్లాల జలపతి రెడ్డి, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి,సర్పంచ్ లు,వార్డు మెంబర్లు,ఎంపీటీసీ లు హాజరయ్యారు.మల్లా పూర్ మండలంలోని హుస్సేన్ నగర్ లో డ్రైనేజీ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్,ఇబ్రహీంపట్నం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు,ఉపా ధ్యక్షులు,ఆయా గ్రామాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీలోని నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్ బిక్షపతి





**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 29:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్ పేట్, వదల్ పర్తి గ్రా మాలలోని ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు . ఇందులో భాగంగా కేంద్రాన్ని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోలుకు ఎలాంటి సమస్యలను లేవనెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నాము అని తెలిపారు. రైతులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలను తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ చంద్ర ఐకెపి సిసి రమేష్ నారాయణ , వివో ఏ బాలకిషన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**పెనగడపలో ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

**తూకంలో పారదర్శకత పాటించి రైతులకు అండగా నిలవాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

నియోజకవర్గానికి ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూర య్యాయని, రైతుల కష్టాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామని, అందుబాటులోకి వచ్చిన ఈ 22 కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎ మ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. బుధవా రం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో నూతనంగా మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సం ఖ్యలో కేంద్రాలను మంజూరు చేయించామని తెలి పారు. అధికారులు, ఐకేపి సిబ్బంది కొనుగోలు ప్రక్రి యలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా తూకం విషయంలో పూర్తి పార దర్శకత పాటించాలని సూచించారు, తేమపేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సరిపడ గోనె సంచులు అందుబాటులో ఉంచాలని సూచిం చారు. రైతులు పండించిన ప్రతి గింజ ఐకేపీ ద్వారా కొనుగోలు జరుగుతుందని, దళారుల మాయమాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దని కోరారు. కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం విక్రయించిన అనంతరం రైతుల ఖాతాల్లోకి సకాలంలో నిధులు జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతు పక్షపాతిగా ఎల్ల ప్పుడూ వారికి అండగా ఉంటానని ఈ సం దర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో శుభాషిణి, తహసీల్దార్ నాగ రాజు, సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ గోరె బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నాయకులు నీడలా సుధాకర్, కుంచం కుమార్, కట్ట సత్యనారాయణ, మేఘనాధం, తాజుద్దీన్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# సరసమైన ధరలకు మన్నికైన వస్తువుల విక్రయాల ద్వారానే అభివృద్ధి

**- పట్టు విడుపులతోనే వ్యాపారం కొనసాగించాలి**

**- వినియోగదారుల క్షేమాన్ని కొరితేనే అభివృద్ధి సాధ్యం!**

**- మధు ఏజెన్సీస్ షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని**







**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి సమీపంలో గల శ్రీనగర్ 3వ లైన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన మధు ఏజెన్సీస్ ఎలక్ట్రానిక్స్ షోరూంను కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. బుధవారం మధు ఏజెన్సీస్ ఎమ్మెల్యేతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా , కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ లు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు ఏజెన్సీ నిర్వాహకులు సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులు విక్రయాలు ద్వారానే సంస్థ దినదినాభివృద్ధి చెందుతుందన్నారన్నారు. వ్యాపారంగంలో అనుభవం కలిగిన ముగ్గురు పార్టనర్లు వినియోగదారుల అభివృద్ధి ధ్యేయంగా వ్యాపారాన్ని కొనసాగించాలని సూచించారు. ఒకనాడు మున్సిపాలిటీగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందాలని ధ్యేయంతోనే కార్పొరేషన్ గా మార్పించడం జరిగిందని, ప్రభుత్వ సహాయ సహకారాలతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు జరిగే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం పట్టణం వ్యాపార పరంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్లు మధు ఏజెన్సీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కారిక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి, అమృతపల్లి కోటేశ్వరరావు, జల్లేపల్లి కాశీ విశ్వనాథం, ఉర్దూఘర్ కార్యదర్శి ఎండి షరీఫ్, ఎండి యాకుబ్ పాషా 54 డివిజన్ ఉర్దూ ఘర్-మాజీకో-ఆర్డినేటర్,మద్దెల శివ కుమార్,డా. షేక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్, జాఫర్ ఖురేషి, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, బాబు జాని ఖాన్, ఎండి సిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ ఏం ఏ వాహబ్, మోడెం మోహన్ రావు, పైడిమర్ల శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి మోహన్ రావు, లగడపాటి రమేష్, చాంద్, షేక్. జహంగీర్, బాసిత్ భాయ్, కరీం పాషా, ఎండీ జమీల్, షఫీ, ఎండి జమాల్, ఫరీద్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటాలు ఉధృతం

**మే 1 నుండి 7వ తేదీ వరకు ఘనంగా వారోత్సవాలు**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్**




**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం పట్టణ వ్యాపితంగా కార్మిక ప్రాంతాల్లో మేడే సందర్భంగా ఘనంగా ఎర్రజెండాలు ఎగురవేయాలని కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం మంచికంటి భవన్ లో ఏర్పాటుచేసిన పట్టణ సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో మే ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు కార్మిక వారోత్సవాలు పని ప్రాంతాల్లో, కార్మిక నివాస ప్రాంతాల్లో వాడవాడల ఎర్రజెండా రెపరెపలాడాలని ఆయన పిలుపునిచ్చారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న చరిత్రను ప్రతి కార్మికుడు తెలుసుకోవాలని, గత కార్మిక వర్గ పోరాటాల చరిత్రను అధ్యయనం చేసి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు . పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కార్మికుల్లో ప్రచారం చేయాలని కార్మికులకు పెను ప్రమాదంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలకు పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక ప్రాంతాల్లో మేడే సందర్భంగా మే ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు అన్ని ప్రాంతాల్లో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు .ప్రజల్ని కార్మికుల్ని చైతన్యపరిచే కార్యక్రమాలు ఆట పాటలు మహిళలు ప్రత్యేకమైన కార్యక్రమాలు విద్యార్థులకు యువతకు ఉత్తేజము కలిగేలా ,అమరవీరుల వారసత్వాన్ని ఉనికిపుచ్చుకునేలా నేటి యువతరాన్ని కార్మికులకు అండగా నిలబడేలా మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనే విధంగా చేస్తున్నామన్నారు. మతోన్మాద చర్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ బీజేపీ మోడీ విధానాలను, మతోన్మాద విధానాలపై ఈ సభల్లో కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న , పాలకవర్గాలకు బుద్ధి చెప్పేలా మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు అంబాలదుర్గమ్మ సీనియర్ నాయకులు జి రాజారావు, జలాల్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు సామ్యూల్ ,రఫీ టీ ఎం ఎస్ ఆర్ యు నాయకులు రమేష్, స్కావెంజర్స్ యూనియన్ పట్టణ నాయకులు నిహారిక శారద తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ పట్ల పిల్లలు జాగ్రత్తగా ఉండాలి




**కరీంనగర్ (తెలంగాణ వాణి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చైల్డ్ వీక్‌లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్‌లో ఉన్న అన్ని పిల్లల సంరక్షణ కేంద్రాలలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన నిర్వహించారు, ఈ సందర్భంగా సంక్షేమ ట్రస్ట్ పిల్లల సంరక్షణ కేంద్రాంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి పాల్గొని సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఫోన్ లకు దూరంగా ఉండాలని అని అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ,పిల్లలు మరి యు యువతపై పెరుగుతున్న సైబర్ క్రైమ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సోషల్ మీడి యా ద్వారా అపరిచితులతో చాట్ చేయడం,వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా మోసా లకు గురికావడం వంటి ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసులను సంప్రదిం చాలని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, విజయ్,పిఓ శాంత, రాజ్ కుమార్,హోమ్ ఇంచార్జి వకుల దేవి ,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీక మేడే

**సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**

కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీకగా నిలిచే మేడే వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి జయ ప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు గెడ్డాడు నగేష్, నేరెళ్ల రమేష్, ఎండి యూసుఫ్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.